వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 125 సోమవారం | 13 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



## చి వరి కి దోమపోటు

మండలంలోని కొయ్యూరు, రుద్రారం, వల్లెం కుంట, కొండంపేట, ఎడ్లపల్లి గ్రామాల్లో వరి పంట కోతకు వచ్చే దశలో దోమ పోటు సోకడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దోమ పోటు వచ్చిన ప్రాంతాల్లో వరి కోయడానికి వీలు లేని పరిస్థితి నెలకొంది. అధికారుల మాట విని సన్నరకం ధాన్యం సాగు చేయడంతో ఈ పరిస్థితి ఎదురైదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - వరంగల్ వాయిస్, మల్హర్

# పల్లా పనైపోయింది..?

## రోజురోజుకూ పడిపోతున్న గ్రాఫ్

### ఎమ్మెల్సీగా ఒరగబెట్టిందేమిటని ప్రశ్నిస్తున్న జనం

- సొంత ఆస్తులు కూడబెట్టేందుకే రాజకీయం చేస్తున్నారంటూ మండిపాటు
- అహంకారంగా వ్యవహరిస్తున్నాడంటూ ఆరోపణ
- నోటి దురుసుతో ప్రజలకు దూరమవుతున్న నేత
- ప్రచారానికి వచ్చే నేతలను అడుగడుగునా అడ్డుకుంటున్న జనం



బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి పనైపోయిందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రగతి భవన్ వేదికగా చక్రం తిప్పే ఆయనకు పదవులే ముఖ్యం తప్ప ప్రజల బాగోగులు పట్టవన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎమ్మెల్సీగా ఆయన ప్రజలకు ఒరగబెట్టిందేమిటని ప్రశ్నిస్తున్నారు. సొంత ఆస్తులను కూడబెట్టుకునేందుకు రాజకీయాలను పావులుగా వాడుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్వలాభం కోసమే సిట్టింగ్‌కు చెక్ పెట్టి టికెట్ తెచ్చుకున్నాడన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. ఇక్కడ అహంకారానికి, ఆత్మ గౌరవానికి మధ్య పోటీ జరుగుతోందన్న అభిప్రాయాన్ని ఓటర్లు వ్యక్తం చేస్తున్నారు. డబ్బుతో ఓట్లను కొనుక్కుంటామనే ఆయన నైజాన్ని వారు ఎండగడుతున్నారు. డబ్బు బలంతో విర్రవీగే ఆయనకు పరాజయం తప్పదంటున్నారు. ఇదిలా ఉండగా జనగామలో పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాజకీయ విశ్లేషకులు సైతం పేర్కొంటున్నారు.
- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..



8లో..

## మామునూర్‌లో రేపు కాంగ్రెస్ సభ

హాజరుకానున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

## బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

- మాగోస తీర్చే నేతకే మా ఓటు అంటూ ప్రతిజ్ఞ
- మూకుమ్మడిగా 1600 కుటుంబాల చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని



2లో



## వైభవంగా శ్రీ సూక్త మహాలక్ష్మి యాగం

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కార్తీకమాసం వేడుకల్లో భాగంగా నగరంలోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో సోమవారం శ్రీ సూక్త మహా లక్ష్మి యాగాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. యాగం అనంతరం అమ్మవారిని దర్శించుకొని తరించారు. సాయంత్రం శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీ ఆధ్వర్యంలో శ్రీ అనగా మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు చేశారు. కొత్త నాణెంలతో అమ్మ వారికీ ధనఅర్చన నిర్వహించారు. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, అందరికి శుభం జరిగి అష్ట ఐశ్వర్యాలు కలగాలన్నారు. అనంతరం సుమారు నాలుగు వేల మంద భక్తులకు స్వామీజీ నాణెం ప్రసాదం అందజేశారు. రాత్రి వేళ ఆశ్రమంలో దీపోత్సవం నిర్వహించారు. భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. - వరంగల్ వాయిస్, కాశిబుగ్గ

వరంగల్ వాయిస్ Evening Daily
సోమవారం 13, నవంబర్ 2023
www.warangalvoice.net

# ‘పల్లా’ పనైపోయింది..?



**రోజురోజుకూ పడిపోతున్న గ్రాఫ్**

**ఎమ్మెల్సీగా ఒరగబెట్టిందేమిటని ప్రశ్నిస్తున్న జనం**

**సొంత ఆస్తులు కూడబెట్టేందుకే రాజకీయం చేస్తున్నారంటూ మండిపాటు**

**నోటి దురుసుతో ప్రజలకు దూరమవుతున్న నేత**

**అహంకారంగా వ్యవహరిస్తున్నాడంటూ ఆరోపణ**

**ప్రచారానికి వచ్చే నేతలను అడుగడుగునా అడ్డుకుంటున్న జనం**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** జనగామ జిల్లా ఉద్యమాల గడ్డ. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంతానికి చెందిన పలువురు ముందుండి ఉద్యమాన్ని ఉద్రూతలూగించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రాంతం ఎంతో కొంత అభివృద్ధి చెందిందంటే అందుకు కారణం సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి. అలాంటి వ్యక్తిని కాదని ప్రగతి భవన్ లో పైరవీలు చేసే పల్లా రాజేశ్వర్ రెడ్డికి టికెట్ కట్టబెట్టడంపై ఆ ప్రాంత బీఆర్ ఎస్ నేతలు భగ్గుమంటున్నారు. ఇంతకాలం ఏదైనా సమస్యలు ఉంటే స్థానికంగా ఉండే ఎమ్మెల్యేకు చెప్పుకునేవాళ్లం. పల్లా గెలిస్తే మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలన్న అభిప్రాయం కార్యకకర్తలో వ్యక్తమవుతోంది. ఆయనకోసం ప్రగతి భవనం చుట్టూ ప్రదక్షిణలు చేయాలా అంటూ ప్రశ్నిస్తున్నారు. స్వయానా ముఖ్యమంత్రే ‘పల్లా’ మా ఇంటి మనిషి అంటూ ప్రకటించారని, అలాంటి వ్యక్తి రేపు గెలిచిన తర్వాత ప్రజల ముఖం చూస్తారా అంటూ గుసగుసలు వినిమిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ముత్తిరెడికి ఉన్న పరిచయాలు ‘పల్లా’ కు లేకపోవడం వల్ల ఆయన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబ్బులతో ఓట్లను కొనుగోలు చేయవచ్చనే అహంకారంతో అధికార పార్టీ నేతలు పనిచేయడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## అడుగడుగునా నిరసనలు..

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డికి అడుగడుగున నిరసనలు ఎదురవుతున్నాయి. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి లేకపోవడంతో, ఇన్నాళ్లు ఆయనతో కలిసి నడిచిన స్థానిక బీఆర్ఎస్ నేతలు సహాయ నిరాకరణ చేస్తున్నారు. ప్రస్తుత అభ్యర్థికి, సిట్టింగ్ కి పరస్పరం కుదరడం లేదు. ముఖ్యంగా జనగామలో ‘పల్లా’ విద్యాసంస్థలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది చేస్తున్న పెత్తనాన్ని వారు తట్టుకోలేకపోతున్నారు. ప్రతిరోజు ఖర్చులకు వారిని చేయిచాచి అడుగడంపై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు. అంతేగాక ఓటర్లు కూడా వారి పట్ల నిరాసక్తతే చూపుతున్నారు. అలాంటి వాళ్లకు మా మంచి చెడుల గురించి ఆలోచించేంత సమయం ఎక్కడుందని జనగామ ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.

## క్యాడర్ పక్క చూపులు..

శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ను సమస్యలు చుట్టుముడుతున్నాయి. పార్టీలోకి పాత, కొత్త నేతలకు పొసగడం లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అనుయాయులకు అస్సలు పడడంలేదు. ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరించడం పార్టీకి పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. అయితే పార్టీలో లీడర్లు ఉన్నప్పటికీ క్యాడర్ అంతా పక్క చూపులు చూస్తున్నారు. బడా నేతలు సయోధ్యకు ససేమిరా అంటుండడం కూడా పల్లాకు ఇబ్బందికరంగా మారింది. పైగా సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై జనంలో నెలకొన్న వ్యతిరేకత కూడా దీనికి తోడు అయ్యేలా కనిపించడంతో మరింత గుబులు రేపుతోంది. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ప్రచారంలో కనిపించకపోవడంతో ఆయన అనుచరులు కూడా ఇంటికే పరిమితమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ఓటర్ల తీర్పు ఎలా ఉండనున్నది ఆసక్తికరంగా మారింది.

## వ్యతిరేక పవనాలు..

గత పదేళ్లుగా అధికారంలో బీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఎక్కువగానే ఉంది. అయితే కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న ప్రభుత్వ వ్యతిరేకత కూడా పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రతికూలంగా మారుతోంది. గత రెండుసార్లు కారు గుర్తుకు ఓటేశాం. ఈసారి మాత్రం ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఒక సారి కాంగ్రెస్ కే వేసి చూద్దాం అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కాళేశ్వర్ ప్రాజెక్టు గోదావరి పాలైంది. గ్రూప్ 1 పరీక్ష రద్దు బీఆర్ ఎస్ నిర్లక్ష్యవైఖరికి అద్దం పడుతోంది. మూడేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాలకోసం ఎంతో మంది నిరుద్యోగులు పుస్తకాల పురుగులుగా మారినా ఒక్క నోటిఫికేషన్ కూడా ఫుల్ ఫిల్ కాకపోవడాన్ని యువత ఎండగడుతోంది. దీంతో బీఆర్ఎస్ కు ఎందుకు ఓటేయాలి అన్న ప్రశ్న యువతలో స్పష్టమవుతోంది.

## పల్లాకు అగ్నిపరీక్ష..

పల్లా రాజేశ్వర్ రెడ్డి ..పంతం నెగ్గించుకొని జనగామ టికెట్ ను సాధించారు. స్థానిక ఎమ్మెల్యేను కాదని అధిష్టానం ఆయనను నమ్మి బీఫామ్ అందజేసింది. దీంతో తప్పక నెగ్గాల్సిన కఠిన పరీక్ష కళ్ల ముందుంది. కానీ పరిస్థితులు ఆయనకు అంత సానుకూలంగా కనిపించడం లేదు. జనగామ ప్రాంత ప్రజల్లో మెజారిటీ ఆయన నిర్ణయాన్ని తప్పుపడుతుండడం విశేషం. ఆయన అసలు ఎమ్మెల్సీ ఉండగా ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకోవడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసలు ఎమ్మెల్సీగా ఆయన ప్రజలకు చేసిందేమిటని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గతంలో చీటర్, బ్రోకర్, కబ్జా కోరని ఘాటుగా విమర్శించి ప్రస్తుతం ప్రజాక్షేత్రం నుంచి ఆయన తప్పుకున్నారు. దీంతో ముత్తిరెడ్డి వర్సెస్ పల్లా మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి. ధన బలంతో టికెట్ సాధించిన ప్రస్తుత అభ్యర్థిని ఓడించడమే లక్ష్యంగా తెరచాటు రాజకీయాలు జరుగుతున్నాయి. అసంతృప్త పార్టీ నేతలతో వరుస సమావేశాలు జరిపి బుజ్జగించే ప్రయత్నం చేసిన లాభం లేకపోతోంది. అసలు బీఆర్ఎస్ నేతల్లోనే చాలామంది రాజేశ్వర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇది ఆ పార్టీకి చేటు చేసేలా కనిపిస్తోందని రాజకీయ, మీడియా విశ్లేషకులు చెబుతున్నారు. నిజానికి సీఎం కేసీఆర్ కు పల్లా సన్నితుడన్న పేరు ఉన్నప్పటికీ.. ఆయన ప్రజల మనిషి కాదు.. కార్పొరేట్ స్థాయి వ్యక్తి అనే అభిప్రాయం జనగామ ప్రజల్లో నిగూఢంగా నిక్షిప్తమై ఉన్నది. దీంతో ఆయనకు జనగామలో పరాభవం తప్పదంటున్నారు.

# తూర్పులో సురేఖ ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండ సురేఖ సోమవారం ఓ సిటీ లోని స్టేడియంలో వాకింగ్ చేస్తున్న వారిని అలాగే ఖిలా వరంగల్ లోని వాకింగ్ గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న వారిని పలకరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ అంబి సాంబరాజు, నాయకులు ఎల్.శ్రీనివాస్, సోయల్, గిరి గిరి పుష్ప, జన్ను వివేక్, కుచాన రవీందర్, దాసరి రాజేష్, పోలేపక ఏసు, వాకర్స్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**మాగోస తీర్చే నేతకే మా ఓటు అంటూ ప్రతిజ్ఞ**

**మూకుమ్మడిగా 1600 కుటుంబాల చేరిక**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ సమక్షంలో భారీగా చేరకలు జరిగాయి. చిన్నవడ్డేపల్లి సమీపంలోని ఎంహెచ్ నగర్ భూపోరాట కమిటీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, భోగి సురేష్ సంయుక్త ఆధ్వర్యంలో శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో సోమవారం ఏర్పాటు చేసిన గుసిసేవాసుల సమావేశానికి ముఖ్య అతిథిగా నన్నపునేని నరేందర్ హాజరై ప్రసంగించారు. సీపీఎం ముఖ్య నాయకులు జన్ను సురేష్, దిడ్డి సుమన్, కల్యాణి, సునీత, ముఖేష్ తో పాటు సుమారు 1600 కుటుంబాలు ముక్తకంఠంతో ఎమ్మెల్యే నరేందర్ కు ఓటేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సీపీఎం నాయకులను నమ్మి గుడిసేవాసులు ఎంత మోసపోయారో నాకు తెలుసన్నారు. అక్కడున్న కొంతమంది నాయకులు నామీద దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నా చరిత్రలో ఒక్క గుడిసే జోలికి పోలేదన్నారు. గుడిసేవాసుల పక్షాన నిలబడి పట్టాలు అందించానన్నారు. జక్కలొద్దిలో కూడా సీపీఎం నాయకులను నమ్మి మోస పోయారన్నారు. వారు నన్ను సంప్రదించడంతోపాటు మూకుమ్మడిగా ఎనిమిది వేల మంది తనకు మద్దతు తెలిపారన్నారు. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి మీకు స్థలం కేటాయించి పట్టాలు చేతిలో పెట్టె జిమ్మేదారి తనదన్నారు. తనకు మద్దతుగా నిలిచిన 1600 కుటుంబాలకు న్యాయం చేస్తానన్నారు. మీరందరు ఒక్కటిగా ఉండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు కంకనబద్ధులై పని చేయాలి...

వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలందరు రానున్న ఎన్నికల్లో సైనికుల్లా పని చేసి కేసీఆర్ హ్యాట్రిక్ కు కృషి చేయాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జన్మభూమి జంక్షన్ లోనున్న అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో 39వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ఎన్నికల్లో ప్రచారశైలి, అనుసరించాల్సిన వ్యూహాలు, నాయకులు, కార్యకర్తలు, ఇంచార్జ్, క్లస్టర్ బాద్యుల సమన్వయం పట్ల ముఖ్య నాయకులతో చర్చించి వారికి ఎమ్మెల్యే నరేందర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సిద్ధం రాజు, డివిజన్ అధ్యక్షులు బొరిగం నర్సింగం, మాజీ కార్పొరేటర్ మెడిద రజిత మధు, నాయకులు సురేష్, అబ్జల్, ఇంఛార్జి కొమ్మిని రాజేందర్, బత్తుల కిషన్, డివిజన్ ఇంచార్జి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో కారెక్కిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రేపు తొర్రూరులో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం ధరావత్ తండా గ్రామ ఇంచార్జి కొత్త జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్, జడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్ రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికార ప్రతినిధి సుడిగాల హనుమంతు, బీసీ సెల్ అధ్యక్షుడు మేకల సంపత్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామ్ సింగ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచర్ల బాబు, యువజన అధ్యక్షుడు బానోత్ నవీన్, ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహస్వామి, నీలారపు వెంకన్న, తోటకూరి కిష్టయ్య, కాసాని ఎర్రయ్య, గండేపల్లి యాకయ్య, అల్లం ప్రదీప్, జోగు సోమ నరసయ్య, ఏల సుందర్, కారుపోతుల భిక్షపతి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల ఫ్లెక్సీ చించివేత




**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని గ్రామ శాఖ అధ్యక్షుడు సిక బాబు ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ఫ్లెక్సీ ని గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం కలకలం రేపుతోంది. ఆదివారం రాత్రి ఈ సంఘటన జరగగా, సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిమిత్తం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోయే ఆరు గ్యారంటీల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇది ఓర్వలేని కొంతమంది దుండగులు, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక ఇలాంటి నీచమైన పనులకు తెగబడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. ఫ్లెక్సీల చించివేత వెనుక ఎవరి హస్తం ఉంది..? ఇతర పార్టీల నాయకుల పనా..? అన్న విషయం పై పొన్నం ప్రభాకర్ అనుచరులు ఆరా తీస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** అక్కన్నపేట మండలం దుబ్బతండా, బల్లునాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజలింగంతో పాటు సీనియర్ నాయకులు భూక్యా చందర్, 50మంది మహిళలు, కార్యకర్తలు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి ఆకర్షితులై యువత బీఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయమని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు.

# రేవూరి గెలుపులో భాగస్వామ్యమవుతాం



**వరంగల్ వాయిస్, పరకాల :** దామెర మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బింగి రాజేందర్ ఆధ్వర్యంలో 30మంది బీఆర్ఎస్ పార్టీ యువకులు, సీనియర్ నాయకులు, సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో పల్లారుగూడా గ్రామం నుంచి 10మంది యువకులు నేడు పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలకు, బీఆర్ఎస్ పార్టీ పెట్టిన ఇబ్బందులకు విసిగిపోయి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు యువతకు చేసిందేమీ లేదని, ఉద్యోగావకాశాలు కల్పించలేదని విమర్శించారు. జీవనోపాధి లేకుండా పోయిందన్నారు. యువతకు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలన్నా, నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని తెలిపారు. యువత కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ బలపడుతుండటంతో బీఆర్ఎస్ నాయకులు నిరాశలో కూరుకుపోయారని రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. నడికూడ మండలంలోని నారగోని కుమారస్వామి, ఇంటి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నడికూడ బీఆర్ఎస్ కార్యకర్తలు మాకు టచ్ లో ఉన్నారని, అతి త్వరలో పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్, మార్క విజయకుమార్, కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వు గుర్తుకు ఓటేద్దాం.. గుట్టల్ని కాపాడదాం



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం బిక్కోజు నాయక్ తండా గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇక్కడి తండావాసులు లంబాడిల కులదైవమైన సేవాలాల్ గుడి నిర్మించమని అడిగారు. వారిది న్యాయమైన కోరికగా భావిస్తూ నేను ఎమ్మెల్యే అయిన వెంటనే గుడిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. భారతదేశ చరిత్రలో ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదేనని తెలపారు. గిరిజన యూనివర్సిటీని ప్రకటించి గిరిజనుల అభ్యున్నతి కోసం పాటుపడింది. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అని చెప్పి కేసీఆర్ మోసం చేశారు. ధర్మారెడ్డికి గుట్టలను చూస్తే పూనకం వస్తుందేమో భూములను కబ్జా చేస్తున్నాడనుకుంటే గుట్టలను కూడా మింగుతాడు. ఈసారి గనక ధర్మారెడ్డికి ఓటేస్తే మనల్ని కూడా మింగుతాడు. కాబట్టి డాక్టర్ వృత్తిని పక్కకు పెట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయాల్లోకి వస్తున్నా దయచేసి మీ ఓటును అమ్ముకొని మీ పిల్లల భవిష్యత్తును తాకట్టు పెట్టకండని కోరారు. కేసీఆర్ చెప్పిన మాట ప్రకారం ఎవరు ఎంత ఇచ్చిన తీసుకోండి, ఓటు మాత్రం కమలం పువ్వు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించండన్నారు. అనంతరం మండలంలోని ఎల్గూర్ రంగంపేట్, నర్సానగర్ గ్రామాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి కాళీ ప్రసాద్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలను నమ్మొద్దు

### బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** హనుమకొండలోని కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని రఘునాథపల్లి భారత రాష్ట్ర సమితి జిల్లా యువజన నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండల యువజన నాయకులు పెద్ద సంఖ్యలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ గెలుపులో యువత కీలక భూమిక పోషించాలని కోరారు. ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నేను తప్పు చేయను.. ఎవరికీ తలవంపులు తీసుకురానన్నారు. బడుగు, బలహీణ వర్గాలను దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని తెలిపారు. ఆడబిడ్డల పెళ్లి కానుకగా కల్యాణలక్ష్మి, షాదీముబారఖ్ పథకాలతో రూ.లక్షా 116 చొప్పున అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీ అయితే కేసీఆర్ కిట్ అందించడంతో పాటు బాబు పుడితే రూ.12వేలు, పాప అయితే రూ.13 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని, ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మడికంటి మధు, జిల్లా నాయకులు కొర్ర రాజేందర్ నాయక్, మండల యువజన నాయకులు మాలోతు హరి నాయక్, కొర్ర తిరుపతి నాయక్, నీల సారయ్య, గద్ద రాజు, నీల భాస్కర్, చిర్ర శివ ప్రసాద్, చిర్ర ప్రసాద్, గణేష్, జక్కుల అఖిల్, గుండా అనిల్ కుమార్, కాదరి నరేశ్, గాజుల రాజు, ఇషిల్ల సంపత్, కొలిపాక వెంకన్న, ఏల శ్రీకాంత్, ఐలోని మురళీ,కుర్ర భాను ప్రసాద్, పయ్యావుల సాంబరాజు, మరపాక ప్రశాంత్, తూరుగొండ సన్నీ, గాజుల సాంబరాజు, పొన్నగటి రాజు, కన్నారపు యాదగిరి, తుడి రాజు, ఆసరపు రాజు, తుడి నరేష్, బదులు అవినాష్, కడారి ప్రశాంత్, ఎన్నామల్ల అనిల్, గుల్ల ప్రశాంత్, గద్ద అనిల్, నీల నాగరాజు, ఉప్పరి పరుశురాములు, జెనిగెల వెంకటేష్, సొక్కల రాజు, రఘునాథపల్లి మండల యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితుల మధ్య చిచ్చు పెడుతున్న మోడీ

## తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నవంబర్ 11న ఎస్సీ వర్గీకరణ పేరుతో జరిగిన సభకు ప్రధాని మోడీ హాజరై దళితుల మధ్య చిచ్చు పెట్టారని జిల్లా కేంద్రంలో సోమవారం మాలమహానాడు నిరసన వ్యక్తం చేశారు. నిజంగా మాదిగల మీద ప్రేమ ఉంటే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెడుతానని ఎందుకు అనలేదని ప్రశ్నించారు. వర్గీకరణ చేసే సత్తా దేశ ప్రధాని చేతులో కూడా లేదని, అది సుప్రీం కోర్టు పరిధిలో ఉన్న అంశంపై బీజేపీ నాటకాలు ఆడుతుందని విమర్శించారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. తన మనువాద పూర్వీకుల వారసత్వంతో నేడు కులాల మధ్య కుంపటి పెడుతున్న మోడీ నేటి అసెంబ్లీ ఎన్నికలతో పాటు రానున్న పార్లమెంటు ఎన్నికల వరకు బీజేపీ అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా మాలమహానాడు పనిచేస్తుందని హెచ్చరించారు. 341 రాజ్యాంగ సవరణ చేయడం దేశంలో తేనె తుట్టెను కదిలించడమేనని, మనువాద మాయ మాటలకు మాదిగలు మోసపోవద్దని హితవు పలికారు. ఉమ్మడి రిజర్వేషన్ ల పెంపు, రాజ్యాంగ రక్షణ కోసం కలిసి పనిచేద్దామని, కొత్తగా కమిటీ అన్నపుడే ప్రధాని చేతులో ఏం లేదని తేలిపోయిందన్నారు. గతంలో ఉన్న రాజ్యాంగ బద్ద ఉషామెహ్రా కమిషన్ సంగతేందని ప్రశ్నించారు. మాదిగ సోదరులు మనువాదపు విష కౌగిలి వీడండని సూచించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు తవ్వల జయపాల్, చీదురు వెంకన్న, జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్, బూర్గుల రమేష్ చందర్, కొత్తపల్లి కేశవరావు, గండమళ్ల జాని, పిల్లి సాయి, బూర్గుల శ్రీనివాస్, పప్పుల వెంకన్న, కందుల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరూరిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తెలిపారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు మీడియా సమావేశంలో రైతు బంధు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు బండి రజిని కుమార్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు తాను ఇంకా పోలీసునే అనుకుంటున్నారని విమర్శించారు. తన సర్వీసులో పలువురిపై పెట్టిన అక్రమ కేసులు గుర్తుకువచ్చి రిటైరయ్యాక కూడా కేసులు పెడతానని కలవరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. పెద్దోళ్ల పై ఆరోపణలు చేస్తే పెద్దోళ్లమవుతామనుకుంటున్నాడు. ఇతరులపై బురదజల్లి రాజకీయం చేయాలనుకుంటున్నాడు. కనీస రాజకీయ అవగాహన లేని వ్యక్తి నాగరాజు అని దుయ్యబట్టారు. అడ్డదారిలో వచ్చి టికెట్ తెచ్చుకున్నాడని సొంత పార్టీ వారే విమర్శిస్తుంటే దానిని పక్కదోవ పట్టించేందుకు ఎమ్మెల్యే అరూరిపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నిజామాబాద్ లో నీవు, నీ కొడుకు చేయబట్టి ఎందరు ఆగమయ్యారో మరచిపోకని హెచ్చరించారు. బిడ్డా ఇప్పటికైనా పద్ధతిగా మాట్లాడటం నేర్చుకోమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, ఎంపీపీ కేతాపాక సునీత, జక్కు రమేష్ గౌడ్, బండ రత్నాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దోపతి జయపాల్ రెడ్డి, ఎల్లావుల కుమార్ యాదవ్, మాదాసు బాబు, శేఖర్, సుభాష్ గౌడ్, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని తిరుమలగిరి ప్రాంతంలో వెలసిన బుగులోని శ్రీ వేంకటేశ్వర స్వామి జాతర ప్రాంతాన్ని సోమవారం చిట్యాల సీఐ వేణు చందర్ పరిశీలించారు. జాతర ఈ నెల చివరన ఆరు రోజుల పాటు జరగనుంది. వేంకటేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డితో చిట్యాల సీఐ వేణు చందర్, జాతర చైర్మన్ కడారి జనార్ధన్ కలిసి పర్యవేక్షించారు. జాతరలో వినోద సాధనాలు ఏర్పాటు చేసే ప్రదేశం, భక్తులు బస చేసే ప్రాంతం, దుకాణాల ఏర్పాట్లు, విద్యుత్ సమస్య లేకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలపై చర్చించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా పోలీసు బందో బస్తు నిర్వహించటం జరుగుతుందని సీఐ వేణు చందర్ తెలిపారు. మద్యం, జూదం వంటి వాటిపై నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతర అర్చకులు కురుమ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### బీఆర్ఎస్ సీనియర్ నేత అచ్చ విద్యాసాగర్



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సీనియర్ టీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు, తూర్పు కోట వాసి అచ్చ విద్యాసాగర్ ను బీఆర్ఎస్ 37వ డివిజన్ ముఖ్య నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి తన నివాసంలో కలిసి పూల మొక్క ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణ నిర్మాణంలో నాతో సహ గత ఉద్యమకారులందరూ కలిసి రావాలని విద్యాసాగర్ కోరారు. కాంగ్రెస్ ను నమ్మితే తెలంగాణ అభివృద్ధి వెనకకుపోతుందన్నారు. కాబట్టి ఉద్యమకారులు అందరూ కలిసి రావాలని, తూర్పులో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడానికి శక్తి వంచన లేకుండా అందరం కష్టపడతామని చెప్పాడు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, డివిజన్ అధ్యక్షుడు విజయ్, ఇంచార్జి బిల్ల రవి, నాయకులు ఎండీ ఉల్ఫాత్, ఆరసం రాంబాబు, జెట్టి మురళి, జెట్టి చందర్, తొర్రి రాజమల్లు, బేర వేణు తదితరులు ఉన్నారు.

## గ్రామాభివృద్ధిపై చర్చకు సిద్ధం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధిపై చర్చకు రావాలని గ్రామస్తులు వాట్సాప్ ద్వారా చర్చలు జరిపారు. సోమవారం గ్రామస్తులంతా గ్రామంలోని అంబేద్కర్ వద్ద సమావేశం ఏర్పాటు . ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ పొన్నాల హేమలత మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. సర్పంచ్ భర్త మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి వచ్చిన నిధులు నా లాభానికి వాడుకున్నట్లయితే నావల్ల అభివృద్ధి చేపట్టక నిధులు మళ్లించినట్లయితే అంబేద్కర్ సాక్షిగా తన సొంత ఆస్తిని గ్రామపంచాయతీకి రాసి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేసి పార్టీ మారుతున్నానని నాపైదుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో చర్చకు ఎప్పుడైనా సిద్ధమని వచ్చిన వరకే పనులు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఎమ్మెల్యే శంకరన్న



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. 14, 15వ వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ పాల్గొని కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటేయమని అభ్యర్థించారు. ఆయా వార్డుల్లో ప్రత్యేకంగా బోనాలతో మహిళలు స్వాగతం పలికారు.

## బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** మండలంలోని శివునిపల్లి గ్రామంలోని పద్మావతి గార్డెన్స్ లో సోమవారం స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ నెల 20న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, క్లస్టర్ సభ్యులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, గ్రామ రైతు కోఆర్డినేటర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ బూత్ కన్వీనర్స్, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకే మద్దతు



**వరంగల్ వాయిస్, మంథని :** కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ తెలంగాణ పార్టీ మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల తీసుకున్న ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ వైఎస్ఆర్ టీపీ కోఆర్డినేటర్ బానోత్ రాజ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని జైల్లో పెట్టి, హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన వైఎస్సార్ పేరుని ఎఫ్ఐఆర్ లో నమోదు చేయించిన కాంగ్రెస్ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో మద్దతు ఇచ్చేది లేదని బానోత్ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## యశస్విని రెడ్డికి లైన్ క్లియర్




**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డికి లైన్ క్లియర్ అయింది. ఆమె నాలుగు సెట్ల నామినేషన్లను వేయగా అన్నింటికీ పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ ఓకే చెప్పారు. సుప్రీంకోర్టు గైడ్‌లెన్స్ ప్రకారం యశస్వినిరెడ్డి సమర్పించిన అన్ని డాక్యుమెంట్లు సరిగానే ఉన్నాయన్నారు. ఆమె నామినేషన్ ఆమోదంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు గుండెలో దడ మొదలైంది. భయంతో ఎర్రబెల్లి వర్గం ఉరుకులు పరుగులు తీశారు. యశస్విని రెడ్డి సమర్పించిన డాక్యుమెంట్లపై బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# ఎర్రబెల్లికి ఓటమి రుచి చూపించాలి

## యశస్విని గెలిపించుకోవాలి
## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతుందని, దానిలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో మాజీ మంత్రి యతి రాజారావు తనయుడు వడ్డె కొత్తపల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, దేవరుప్పుల మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉప సర్పంచ్ కేతువుల రేణుక –కొండయ్య, రాయపర్తి మండలానికి చెందిన బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి, బురహాన్ పల్లి ఎంపీటీసీ బిజ్జాల సంధ్యా సోమనాథం, నాయకులు చిలువేరు జగదీష్, సత్యనారాయణ, కిశోర్, పసునూరి సోమిరెడ్డి, మహేష్ రెడ్డి, తొర్రూరు మండలం నుండి చిన్నల కిషన్ యాదవ్, కొనగంటి కృపాకర్ రాజు, చిన్నాల అశోక్, పసులాది యాకస్వామి వారితో పాటు సుమారు 200మంది కాంగ్రెస్ లో చేరారు. సోమవారం హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి  వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని, గెలిచేది నిలిచేది కాంగ్రెస్ నే అని తెలిపారు. డిసెంబర్ 3న కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని ఏ శక్తి అడ్డుకోలేదన్నారు. అందరం ఐక్యంగా ఉంటేనే విజయం సాధ్యమని, చీలిపోతే కూలిపోతామని... కూలి పోతే జీవితాలు నాశనం అవుతాయన్నారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు ఎక్కడికి పోయాయో తెలియదని, సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ హామీలను అమలు చేయలేదన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. అందుకే తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.  పాలకుర్తిలో ఎర్రబెల్లి అరాచకాలు పెరిగాయని, ఆయన వ్యవహారంతో మోసపోయిన వారంతా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటున్నారని స్పష్టం చేశారు. మరో మారు ఎర్రబెల్లి గెలిస్తే పాలకుర్తిలో ఆగడాలకు అడ్డు ఉండదన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆడబిడ్డ యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు,  తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు.

# వలస వాదులను తరిమికొడదాం

## బీజేపీ అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి భీమదేవరపల్లి మండలంలోని మల్లారం. రసూల్ పల్లి, కొత్తకొండ, ధర్మారం, ముస్తఫాపూర్, గొల్లపల్లి, ముత్తారం గ్రామాలలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో చాడ శ్రీనివాస్ రెడ్డి  పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి  మాట్లాడుతూ కుటుంబ పాలన, అవినీతి పాలన, మద్యం ఏరులుగా పారిస్తున్న ఈ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని సూచించారు. ఒకరేమో హుజురాబాద్ నుంచి మరొకరేమో కరీంనగర్ నుంచి వలస వాదుల్లాగా వచ్చి  ప్రజలను అయోమయం చేస్తూ ప్రజలకు తాయిలాలు ఇస్తూ ప్రజల రక్తం తాగడం కోసం  కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి, మేము అభివృద్ధి చేసి చూపెడదామని కోరారు. రాబోయే రోజులలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందరూ సుఖసంతోషాలతో  ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్, దొంగల కొమురయ్య, మాచర్ల కుమార్, గుండెల్లి శ్రీనివాస్, గోదాల సంపత్, శ్రీరామోజు శ్రీనివాస్, గండు సారయ్య, దొంగల వేణు, అంబీర్ కవిత, బండారి కర్ణాకర్, పెద్ది శివ, యాదగిరి, ఊరడి యూగేందర్, పిల్లి రవీందర్, జిల్రా సతీష్, అయిత సాయి, బొల్లంపల్లి శ్యామ్, నోముల భిక్షపతి, భైరవోనీ మహేష్, అనిల్, పొడపర్తి రమేష్, జనగాని కుమార్, రాజు, మహేష్, మెట్టు అశోక్ రావు, ఏనుగు అశోక్, నాగవెల్లి సంపత్, సోప్పరి నవీన్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## భూపాలపల్లి అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు

**వరంగల్ వాయిస్, రేగొండ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు  పేర్కొన్నారు. రేగొండ గోరుకొత్తపల్లి మండలాల్లో ఆదివారం, సోమవారం జరిగిన ప్రజా దీవెన యాత్ర సోమవారం 21వ రోజుకున్న ఇంటింటి ప్రచారం కార్నర్ మీటింగ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా గండ్ర సత్యనారాయణ రావుతో పాటు మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఆర్ఎస్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులు కట్టంగూరి  రామ్ నారాయణ రెడ్డి, వైయస్సార్ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని కోరి తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కల్వకుంట్ల కుటుంబం, ఉద్యమ ద్రోహులతో చేతులు కలిపి పాలన చేస్తున్న నాయకులకు బుద్ధి చెప్పడంతో పాటు తల్లి సోనియా రుణం తీర్చుకోవాలని కోరారు. 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పాతర పెట్టాలని కాంగ్రెస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులతో కలిసి ఉదయం నుంచిరాత్రి వరకు రేగొండ, గోరి కొత్తపల్లి  మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామంతో పాటు కొత్తపల్లిగోరి మండలంలోని చెన్నాపూర్, దామరంచపల్లి, చెంచుపల్లి, రామగుండాలపల్లి, తిరుమలగిరి, సుల్తాన్పూర్  వెంకటేశ్వర్ల పల్లె, మైదాకుల పల్లె, కోనరావుపేట, కొత్తపల్లి, రాజక్క పల్లె విజయ పల్లె చిన్న కోడేపాక గ్రామాలలో  ప్రజలను కలసి కాంగ్రెస్ ను ఆదరించాలని కోరారు. ఈ యాత్రలో ఆయా గ్రామాల ప్రజలు జీఎస్ఆర్ కు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి, విజయం తిలకం దిద్ది, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు.



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే మేలు జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రైతు సేవ సమితి రాష్ట్ర నాయకులు కాసర్ల రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చాడ రఘునాథ రెడ్డి, రేగొండ మండల ఎంపీపీ పున్నం లక్ష్మీ–రవి, రేగొండ మండల మాజీ జడ్పీటీసీ పత్తి వినోద –ప్రభాకర్, మండల సీనియర్ నాయకులు కట్టంగూరు మనోహర్ రెడ్డి, రూపిరెడ్డిపల్లి సర్పంచ్ బండారి కవిత – దేవేందర్, ఉప సర్పంచ్ మద్ది భాగ్యలక్ష్మీ– శంకర్, ముఖ్య నాయకులు గూటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, బోయిని వినోద్ కుమార్, మహమ్మద్ సాబీర్, మేకల భిక్షపతి, పత్తి తిరుపతి, మొట్టే కిరణ్ పటేల్, మాజీ ఎంపీటీసీ పట్టేం శంకర్, సూర బాబురావు, చిగురు మామిడి కుమారస్వామి, బండి సాయిల్ గౌడ్, మాజీ సర్పంచులు సూదనబోయిన ఓం ప్రకాష్, గంధం కృష్ణారావు, సూర తిరుపతిరావు, తుమ్మలపల్లి ప్రేమాజీ, పొనుగోటి వీరబ్రహ్మం, కనకం రమేష్, ముదుతనపెల్లి శంకరయ్య, కాడ వేణి తిరుపతి, కాడ వేణి విజేందర్, నాగపురి మొగిలి గౌడ్, మంచి పెల్లి ఆనందం, కోలపాక సాంబయ్యలతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ మహిళా నాయకురాలు, అధ్యక్షులు, గ్రామ కమిటీ ముఖ్య నాయకులు ఉన్నారు.

# మైనారిటీల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం

## రేపు నగరానికి  హోం మంత్రి రాక

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మైనారిటీ ముఖ్య  నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖుద్దుస్, ఎండీ నయీం, అన్వర్ లు మాట్లాడుతూ రేపు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరిగే ముఖ్య మైన కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీ  రాబోతున్నారని తెలిపారు. ముస్లింలందరూ ముస్లింల ఆత్మీయ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఇటీవల కాలంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి వెళ్లి కాంగ్రెస్ లో చేరిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన వ్యక్తి అజీజ్ ఖానాని, మైనారిటీ వ్యక్తికి ఉన్నత స్థాయి పదవి ఇస్తే, ఆ పదవి ఇచ్చిన వారినే విమర్శిస్తున్న  నీచుడని అన్నారు. గల్లీలో పనికిరాని అటువంటి వ్యక్తిని చైర్మన్ చేసిన ఘనత వినయ్ భాస్కర్ కే దక్కుతుందన్నారు. ఏడు



సంవత్సరాలు పదవిని అనుభవించి, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీకి వెన్నుపోటు పొడిచారని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇలాంటి వారికి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని, ఏ పార్టీ వారు కూడా వీరిని నమ్మరని అన్నారు. నిరంతరం మైనారిటీల అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తిని కించపరిచే విధంగా మాట్లాడితే ఇంకొకసారి ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్, కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ షఫీ, మహమ్మద్, అఫ్జల్, సోనీ, బియా బని,హుస్సేన్, ఖలీల్, హిఫ్రోజ్, తస్లీమ్, అయేషాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్ల బీఆర్ఎస్ అహంకారం పోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరుపున 58వ డివిజన్ ఇంచార్జి డాక్టర్ రామకృష్ణ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కేసీఆర్ అహంకార పాలన పోయి ప్రజాస్వామ్య కాంగ్రెస్ పాలన రావాలన్నారు. కేసీఆర్ ఓటమి భయంతో ఎలక్షన్ కమిషన్ మీద ఒత్తిడి పెంచుతున్నారని విమర్శించారు. తెలంగాణ సీఈఓ కాంగ్రెస్ సోషల్ మీడియా మీద ఆంక్షలు విధిస్తున్నారని, అవి ఎంసీఎంసీ రూల్స్ ను ధిక్కరించినట్టేనని తెలిపారు. కేసీఆర్ ఇలా సీఈఓతో ఒత్తిడి తేవటం ప్రజాస్వామ్యం కాదన్నారు.   ఈసీని కాంగ్రెస్ పార్టీ తరపున  మీరు ఇచ్చిన ఆర్డర్‌ను పునర్ పరిశీలించాలని కోరారు. బీఆర్ఎస్ ఓడిపోతున్నామనే భయంతో కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తుందన్నారు. కోఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, డివిజన్ అధ్యక్షుడు సుధాకర్, జిల్లా నాయకులు మేరీ, నాయకులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని ఎస్ వీఎన్ రోడ్డులోని ఆంధ్ర బాలిక వీధిలో నిన్న ప్లాస్టిక్ స్టోర్ లో అకస్మాత్తుగా మంటలు అంటుకొని షాప్ పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోమవారం ఆ షాప్ వద్దకు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.  ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకొని, అధైర్య పడొద్దని, అండగా ఉంటామని అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ గందే కల్పన నవీన్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, డివిజన్ ఇంఛార్జిలు పాల్గొన్నారు

సోమవారం 13, నవంబర్ 2023
www.warangalvoice.net

# బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

## భూపాలపల్లి అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి



**వరంగల్ వాయిస్, రేగొండ :** బీజేపీ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గుడ్ లైఫ్ పాఠశాలలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేసి వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పని చేయాలని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో విలువల్లేని పార్టీలనీ, అధికారం కోసం కొంతమంది పార్టీలు మారుతూ ఆస్తులను కాపాడుకోవడానికి కొంతమంది రాజకీయంలోకి వస్తున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్ర ఏర్పాటు కరోనా విపత్కర పరిస్థితిలోనూ దేశ ప్రజలందరికీ ఉచితంగా కరోనా వ్యాక్సిన్ వేశారన్నారు. ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం ఇస్తూ రేషన్ బియ్యం మరొక సంవత్సరం వరకు ప్రజలకు ఉచితంగా ఇచ్చేందుకు గడువు పెంచడం జరిగిందని, బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం మోడీ కృషి చేస్తూ దేశాన్ని ప్రపంచ స్థాయిలో బలమైన దేశంగా నిలిపారన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మరొకసారి అధికారంలోకి వస్తుందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి నీ చేస్తానని అమిత్ షా ప్రకటించడం తో ప్రజల్లో మరింత ఉత్సాహం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిషిధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపల్లి ప్రసాద్ రావు, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు, సుంకరి మనోహర్, కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముదుపు అశోక్ రెడ్డి, కాంతాల నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు, బీఎంఎస్ మండల అధ్యక్షుడు దాసరి అనిల్, ముస్కే నరేందర్, తూర్పాటి మల్లేష్, నాయకులు గన్ రెడ్డి లింగారెడ్డి, మోత్కుపల్లి బుచ్చిరెడ్డి, కళాశాలల కన్వీనర్ మహమ్మద్ గాలిఫ్, మండలం నాయకులు బండారి రవి, కౌడగాని రాకేష్, ఎస్టీ సెల్ మండల కార్యదర్శి చల్ల విక్రం, ఎస్టీ సెల్ నాయకులు కూరాకుల చిన్న మల్లయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బీఆర్ఎస్



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ ఆత్మగౌరవానికి అసలైన ప్రతీక బీఆర్ఎస్సేనని తెలంగాణ ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గానికి చెందిన టీడీపీ క్యాడర్ మొత్తం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని వారి నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్ పూర్తిగా ఖాళీ అయిందన్నారు. ఇటీవల టీడీపీ నుంచి పరకాలలో తిరిగిన వ్యక్తి టీడీపీ క్యాడర్ ను మోసం చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకుల మోచేతి నీళ్లు తాగుతున్నారని మండిపడ్డారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. గెలుపు కోసం కాకుండా మెజార్టీ కోసం గ్రామా గ్రామానా పార్టీ ప్రవేశపెట్టే మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను తిప్పికొట్టాలన్నారు. ఇతర పార్టీ నాయకులు గ్రామాలల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాలను తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** రాజ్యాధికారం కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్న బీసీ ఉద్యమకారులరా ఏకంకండి, బీసీ ముఖ్యమంత్రిగా ప్రకటించిన బీజేపీకి సహకరించండని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. సోమవారం పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన ముదిరాజు యువత పరకాల బీజేపీ కార్యాలయంలో ఇతర పార్టీలకు రాజీనామా చేసి పార్టీలో చేరారు. వారికి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పోలు శ్రీకాంత్, పరుష బోయిన ప్రశాంత్, గట్టు భరత్, బండి రాజు, శీలం శంకర్, బొల్లారం ప్రశాంత్, బొల్లారం మహేష్, బొల్లారం అజయ్, నందిపాటి రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నో ఏళ్ల నుంచి బీసీ రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేస్తున్న బీసీ నాయకులు ఒకసారి ఆలోచించండన్నారు. మనకు బీజేపీ పార్టీ ఒక అవకాశం ఇచ్చిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 30న మన బీసీ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ ను భారీ మెజార్టీ గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, చిలువేరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బంగారు తెలంగాణ బూటకం

## పరకాల అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయంగా కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు చేపట్టిన ఎన్నికల ప్రచార యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. నడికుడ మండలం చర్లపల్లి నార్లపూర్ వరికోలులో చేసిన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. కేసీఆర్ సర్కార్ చేతకానితనాన్ని ప్రకాశ్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బీఆర్ఎస్ పాలన అవసరమా అన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కేసీఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. 2017 ఏప్రిల్ 14న రైతులకు ఎరువులు పూర్తి ఉచితంగా ఇస్తామన్న కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. ఆ మాట నెరవేర్చకుండా మళ్లీ ఈసారి ఎన్నికల మేనిఫెస్టోలో మూడు బస్తాల యూరియా ఉచితంగా ఇస్తామని చెప్పడం కేసీఆర్ మాయమాటలకు నిదర్శనమన్నారు. తిరిగి కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. నిజమైన అభివృద్ధి కావాలంటే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. పార్టీని గెలిపించి ప్రజలకు మేలు చేసే బాధ్యతను తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార యాత్రలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెట్టుగుట్టపై సోమావతి అమావాస్య ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, మడికొండ :** ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమైన, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానాలలో సోమవారం ఆశ్వీయుజ బహుళ అమావాస్య, సోమావతి అమావాస్య సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి అర్చకులు ప్రాతఃకాల మహాన్యాస రుద్రాభిషేకం చేసి, శుద్ధమైన నువ్వుల నూనెతో తైలాభిషేకం చేసి, ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో శ్రీ స్వామి వారిని దర్శించి, అభిషేకించారు. రామాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ నెల 14 నుంచి 12 వరకు కార్తీక మాసోత్సవాలు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి కే.శేషు భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్ కాశిబుగ్గకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు చీమల శివ సంతోష్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పూల బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు అండగా నిలుద్దాం



**వరంగల్ వాయిస్, శంభునిపేట :** పేదల అభివృద్ధి కి కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి అందరు కారు గుర్తుకు ఓటు వేయాలని కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అన్నారు. గిరిప్రసాద్ నగర్ లో కాలనీ అధ్యక్షుడు ఎండీ ఉల్ ఫత్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చి పేదలను ఆదుకుంటుందన్నారు. ముఖ్యంగా ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మి, డబల్ బెడ్ రూమ్స్, గృహలక్ష్మిలతో పాటు పేదవాడి సొంత యింటి కళ గుడిసెలకు జీవఓ.58 ద్వారా పట్టాలు ఇచ్చి పేదోడిని ఇంటికి ఓనర్ ను చేసిన ఘనత తూర్పు ఎమ్మెల్యే నరేందర్ కే దక్కుతుందన్నారు. సింగారపు ఏలీయా, మద్దెల శ్రీనివాస్, వేల్పుల సతీష్, బషీర్, సింగారపు రమణ, శ్రీను, రంజిత్, అరుణ, ఏడు కొండలు, పోతరాజు, గంధం రమేష్, మురళి, రాజు, భూస్రా, సత్యంలతో పాటు ఇంచార్జిలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాబ్ సమస్యలు తీర్చండి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఖిలా వరంగల్ రైతుల భూముల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్, తహసీల్దార్ కు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని రైతులు మండిపడుతున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే ఎమ్మెల్యే నరేందర్ మా సమస్యలకు పరిష్కారం చూపాలని వారు ఒక బ్యానర్ కట్టారు. భూమిలేని వ్యక్తులకు కూడా తెలంగాణ ప్రభుత్వం పట్టా పాస్ బుక్కులు ఇష్యూ చేసిందని, ధరణి పోర్టల్ వల్ల కూడా ఖిలా వరంగల్ కు చెందిన 200 మంది రైతులకు పట్టా పాస్ బుక్కులు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎలక్షన్లలో ఎమ్మెల్యే మాకు భరోసా ఇస్తేనే ఓట్లు వేస్తామని రైతులు అన్నారు.


# నేను చేసిన పెద్ద తప్పు అదే..



విజయ్‌దేవరకొండ, పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన లైగర్ సినిమా వచ్చిపోయి ఏడాది దాటిపోయినా ఇంకా వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఎంతో హైప్‌తో 2022 ఆగస్టు 25న పాన్ ఇండియాగా వచ్చిన లైగర్ విడుదలైన అన్ని చోట్లా మొదటి ఆట నుంచే నెగెటివ్ టాక్ తెచ్చుకుని భారీ డిజాస్టర్‌గా నిలిచింది. దీంతో చిత్ర డిస్టిబ్యూటర్లు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయి రోడ్లపై ధర్నాలు కూడా చేశారు. ఇప్పటికీ ఆ సమస్య ఇంకా సమసి పోకున్నా ప్రచారంలో లేదు. పూరీ, విజయ్‌లు మాత్రం వేరే చిత్రాలు చేస్తూ బిజీగా ఉన్నారు. అయితే ఈ సినిమాలో కథానాయికగా చేసిన అనన్యాపాండేకు ఇదే తొలి తెలుగు చిత్రం, పాన్ ఇండియా చిత్రం కూడా. కాగా ఇటీవల ఆమె 'కాఫీ విత్ కరణ్' అనే టాక్‌షో సీజన్ 8లో మరో బాలీవుడ్ బ్యూటీ సారా అలీఖాన్‌తో కలిసి పాల్గొంది. ఈ సందర్భంగా అమ్మడు చేసిన కామెంట్స్‌తో లైగర్ సినిమా పేరు మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది. కార్యక్రమంలో ఓ సందర్భంలో లైగర్ సినిమాకు సంబంధించిన అంశాలు చర్చకు రాగా అనన్య మాట్లాడుతూ 'కరణ్ జోహార్, నా తల్లి భావన, తండ్రి చుంకీపాండేల బలవంతంతో' ఆ సినిమా చేశానని తెలిపింది. ఆ చిత్రం చేయడం నేను చేసిన పెద్ద తప్పని, నా జీవితంలో అంత చెత్త రివ్యూ ఏ సినిమాకు రాలేదని చెప్పుకొచ్చింది. ఇదిలాఉండగా సినిమాను హిందీలో సమర్పించిన కరణ్ జోహార్ మాట్లాడుతూ ఈ సినిమాలో సారా అలీఖాన్‌ను ఓప్రత్యేక పాట చేయమని కోరామని కానీ ఆమె అంగీకరించలేదనే ఓ సీక్రెట్‌ను బయట పెట్టగా ఇప్పుడు ఈ ఇంటర్వ్యూ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

# సలార్, కేజీఎఫ్‌కు లింకు

### ట్రైలర్ టైంకి.. కేజీఎఫ్-2 క్లైమాక్స్‌కి ఓ సంబంధం ఉందని సోషల్ మీడియాలో చక్కర్లు



'సలార్' పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. డిసెంబర్ 22 కోసం ఎదురుచూస్తున్న అభిమానుల అంచనాలని మరింతగా పెంచేస్తూ.. ఈ చిత్రంపై ఇప్పుడు ఓ బిగ్గెస్ట్ రూమర్ వినిపిస్తుంది. సలార్, క్రేజీఎఫ్‌కి లింక్ వుందని ఇప్పటికే కథనాలు వచ్చాయి. టీజర్ లో కూడా కొన్ని పోలికలు కనిపించాయి. దర్శకుడు ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ యూనివర్స్ తో ముడిపెడుతూ సలార్ కథని రాసుకున్నారని వినిపించింది. అయితే ఈ రూమర్స్‌ను నిజం చేస్తూ.. ఇక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. దీపావళి కానుకగా ఈ సినిమా ట్రైలర్ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. సలార్ ట్రైలర్‌ను డిసెంబర్ 01 రాత్రి 7 గంటల 19 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. అయితే ఈ ట్రైలర్ టైంకి.. కేజీఎఫ్-2 క్లైమాక్స్‌కి ఓ సంబంధం ఉందని సోషల్ మీడియాలో ఒక విషయం వైరల్‌గా మారింది. కేజీఎఫ్ 2 క్లైమాక్స్‌లో రాఖీబాయ్ తన వద్ద ఉన్న బంగారంతో సముద్రంలో ఓ పెద్ద షిప్‌పై వెళుతుంటాడు. కాగా ఆ షిప్ స్టీరింగ్ ఏరియాలో వివిధ టైమ్‌లైన్స్‌కు సంబంధించిన నాలుగు గడియారాలు అంటాయి. అందులో ఒక గడియారంలో టైమ్ సరిగ్గా 7:19 నిమిషాలని ఉంటుంది. అయితే సలార్ ట్రైలర్ టైం కూడా 7 గంటల 19 నిమిషాలకు విడుదల మేకర్స్ చెప్పడంతో సలార్‌కు, రాఖీ భాయ్‌కి మధ్య ఖచ్చితంగా ఏదో సంబంధం ఉందని ప్రభాస్ ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు. కాగా దీనిపై క్లారిటీ రావాలంటే సలార్ మూవీ వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే.



# ఈ దీపావళి ఎంతో ప్రత్యేకం


బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ జంటగా పలు చిత్రాల్లో నటించి, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై మోస్ట్ సక్సెస్‌ఫుల్ జోడీగా పేరుని సంపాదించుకున్నారు. అయితే వీరిద్దరూ కలిసి నటించిన సినిమా ఏదీ కూడా దీపావళికి ఇప్పటి వరకు రిలీజ్ కాలేదు. తొలిసారి ఈ జోడీ నటించిన 'టైగర్ 3' దీపావళికి సందడి చేయనుంది. దీంతో ఈ సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. దీపావళికి ఈ సినిమా విడుదల కాబోతోన్న నేపథ్యాన్ని పురస్కరించుకుని సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. దీపావళి పండుగకి సినిమా రిలీజ్ కావటం అనేది ఎంతో ప్రత్యేకమైనది. ఎందుకంటే ఆరోజుల్లో విడుదలయ్యే చిత్రాలను ప్రేక్షకుల ఆస్వాదించటానికి ఎక్కువగా ఇష్టపడతారు. అలా దీపావళి రోజున విడుదలైన నా చిత్రాలు తీపి గుర్తులుగా మిగిలిపోయాయి. అయితే నాకు, కత్రినాకు ఈ దీపావళి పండుగ మరెంతో ప్రత్యేకం. ఎందుకంటే ఇప్పటి వరకు మేం కలిసి నటించిన ఏ సినిమా కూడా దీపావళికి రిలీజ్ కాలేదు. తొలిసారి 'టైగర్ 3' రిలీజ్ కానుంది. కాబట్టి మేం ఎంతో ఆనందంతో, ఆసక్తికరంగానూ ఎదురు చూస్తున్నాం. నాకు కావాల్సిన వారితో దీపావళి పండుగను సెలబ్రేట్ చేసుకోవటానికి నేను ఇష్టపడతాను. అలాగే నా కుటుంబ సభ్యులందరితో కలిసి 'టైగర్ 3' సినిమాను చూస్తాను. అందరూ ఈ సినిమాను బిగ్ స్క్రీన్‌పై చూసి అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్‌ని పొందుతారని భావిస్తున్నానని అన్నారు.



# నిఖిల్ త్వరలో తండ్రి కాబోతున్నాడు

టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్దార్థ అభిమానులకు గుడ్ న్యూస్. నిఖిల్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. నిఖిల్ భార్య గర్భవతి అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఓ వేడుకలో పాల్గొన్న నిఖిల్ భార్య డాక్టర్ పల్లవి బేబీ బంప్‌తో కనిపించిన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే పల్లవి గర్భవతి అంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ విషయంపై నిఖిల్ మాత్రం ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇక 2020లో డాక్టర్ పల్లవిని నిఖిల్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. 2020 కోవిడ్ టైంలో వీరి పెళ్లి కాగా.. కరోనా నిబంధనలను పాటిస్తూ పెళ్లి చేసుకున్నారు. నిఖిల్ ప్రస్తుతం 'కార్తికేయ 2' సినిమా ఇచ్చిన జోష్‌తో మరో పాన్ ఇండియా చిత్రం స్వయంభు చేస్తున్నాడు. ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. మలయాళ భామ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాలో నిఖిల్? ఓ యోధుడి? పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది

# విజయ్ దేవరకొండ ఇంట్లో దీపావళి వేడుకలో రష్మిక



చిత్రసీమలో కొన్ని కాంబినేషన్స్‌కు పునరావృత దోషం ఉండదు. ఎన్నిసార్లు చూసినా చూడముచ్చటగా అనిపిస్తాయి. అలాంటి వారిలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. 'గీత గోవిందం' సినిమాలో తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఈ సినిమాతో ఈ పెయిర్ ఈ జంట ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. అయితే రీసెంట్‌గా ఈ వార్తలలో ఎలాంటి నిజాలు లేవన్నట్లు రష్మిక ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తాజాగా విజయ్ దేవరకొండ తన ఇంట్లో దీపావళి వేడుకలు జరుపుకోగా.. ఈ వేడుకలకు రష్మిక వచ్చినట్లు తెలుస్తుంది. ఎందుకంటే.. విజయ్ ఫ్యామిలీ ఉన్న ఇంటి లోకేషన్‌కు.. రష్మిక ఉన్న లోకేషన్ మ్యాచ్ అవుతుంది.

# మామునూర్‌లో రేపు కాంగ్రెస్ సభ

## హాజరుకానున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం మామునూరు లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్.నాగరాజు తెలిపారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలతో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు తనకు పూర్తి స్థాయిలో తెలుసని నాగరాజు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ దళిత బంధు అనే పథకాన్ని తన సన్నిహితులకు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. చెరువులు, కుంటలు మింగారని విమర్శించారు. ఇప్పటి వరకు 14 చెరువులు మాయమయ్యాయని ఆరోపించారు. నిజమైన దళితులకు లబ్ధి జరగలేదన్నారు. రోడ్డు విస్తరణలో దళితుల ఇల్లు కూల్చివేసి ఇప్పటి వరకు వారి కుటుంబాలకు నయా పైసా పరిహారం ఇవ్వలేదన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఒక్క గ్రామంలో కూడా రోడ్లు వేయలేదన్నారు. ఐనవోలు – నందనం తదితర గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎక్కడికెళ్లినా అక్కున చేర్చుకుంటున్నారని చెప్పారు. ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో పార్టీ నాయకులంతా సమన్వయంతో పనిచేసి తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఆరూరి రమేష్ పైన లక్ష మెజారిటీతో గెలవబోతున్నట్లు నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. దళితులకు ఇచ్చిన అసైన్ భూములను అరూరి రమేష్ తన సొంత మనుషుల పేరున మార్చుకున్నారని ఆరోపించారు. ఆ భూములను రమేష్ నుంచి మళ్లీ వెనక్కి తీసుకొని దళితులకు ఇప్పిస్తామన్నారు. ఆరూరి రమేష్ పైన అనేక ఆరోపణలు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కటకటాల్లోకి పంపిస్తామని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం నిర్వహించనున్న ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ దర్మసేన, ఎల్డీఎం కోఆర్డినేటర్ కుందూరి వెంకట్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, పింగిలి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ అనిల్ కుమార్, దన్నపేట మండల బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### సభా స్థలిని పరిశీలించిన నేతలు..

రేపు జరిగే ప్రజా ఆశీర్వాద సభ ప్రాంగణాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు బండ్రు శోభ రాణి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు, సీనియర్ నాయకులు వరద రాజేశ్వరరావు, నమిండ్ల శ్రీనివాస్, డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్ రెడ్డి, ఇతర నాయకులు సభా స్థలిని పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలంటూ సూచించారు.

# తూర్పు బరిలో 31మంది

## పూర్తయిన స్క్రూటినీ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో 31మంది అభ్యర్థులు నామినేషన్లకు వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఓకే చెప్పారు. జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం నుంచి నామినేషన్ల పరిశీలక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆర్ ఓ అనిస్ ఉర్ రషీద్, అసిస్టెంట్ ఆర్ ఓ ఇక్బాల్, వివిధ రాజకీయ పార్టీల నామినీ ప్రతినిధులు పాల్గొన్నారు. అయితే ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.షణ్ముగ రాజన్ జీడబ్ల్యూఎంసీలోని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనసాగుతున్న నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తున్నట్లు సాధారణ పరిశీలకులకు వివరించారు. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 22 నామినేషన్లు రాగా అందులో 15 నామినేషన్లకు ఓకే చెప్పారు. ఏడు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

### బరిలో 31మంది..

వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 37మంది అభ్యర్థులు 51 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వీటిలో ఆరు తిరస్కరణకు గురికాగా మొత్తం 31మంది నామినేషన్ పత్రాలను ఆమోదించారు. ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు, కొండా సురేఖ, చిత్రపు పుష్పితాలయ, నన్నపునేని నరేందర్, ఇజ్జగిరి కమలాకర్, సుంచు జగదీశ్వర్, పనికెల శ్రీనివాస్, వావిలాల రాజేందర్, కెడల ప్రసాద్, కౌంటం రవీందర్, కె.రవి, జన్ను ప్రమీల, సంద్ర జాన్సన్, రంగరాజు రవీందర్, రాజనాల శ్రీహరి, బొల్ల రామకృష్ణ, ఆడెపు నగేష్, పల్లకొండ మల్లేశ్వరీ, పబ్బా భాను లక్ష్మన్, ఇదులాపురం కార్తిక్, పోలేపాక చంద్రకళ, తోట లింగమూర్తి, చింతల అనిల్, భవంతుల రాధిక, సాదా ప్రదీప్, జోగు స్వేత, కుడికాల రాధాకిషన్, వన్నాల శ్రీనివాస్, జన్ను పరంజ్యోతి, పూసల శ్రీకాంత్, కె.రంజిత్ కుమార్ ల నామినేషన్లకు రిటర్నింగ్ అధికారి ఓకే చెప్పారు. కాగా కొండా మురళీధర్ రావు, ఎర్రబెల్లి రేణుక, త్రిపురోజు రవికుమార్, సిద్దం నరేష్, బైరీ వంశీకృష్ణ, ఎండి.నసీరుద్దిన్ ల నామినేషన్లను తిరస్కరించారు.

### మహబూబాబాద్‌లో..

బానోత్ శంకర్ నాయక్, భూక్య మురళి నాయక్, జాటోత్ హుస్సేన్ నాయక్, గూగులోత్ శేఖర్, బట్టు బిన్నమ్మ, జాటోత్ చక్రవర్తి, బిచ్చా నాయక్ జాటోత్, రాందాస్ పెనక, వట్టం ఉపేందర్, భూక్య బి కె బాలు నాయక్, మంగీలాల్ భూక్య, రమేష్ నునావత్, రాధా నునావత్, వెంకన్న గూగులోత్, వెంకన్న ధరావత్ ల నామినేషన్లు ఆమోదం పొందాయి.

## వెరైటీ ప్రచారం



రాష్ట్రంలో ఉద్యోగాలు లేక, చేసేందుకు కొలువులు లభించక యువత, నడి వయస్కుల వారు మద్యానికి బానిసలవుతున్నారు. అయితే మద్యం దుకాణాల్లో ప్రచారం చేస్తే విజయం నల్లేరుమీద నడకే అని భావించారు కాంగ్రెస్ పార్టీకి చెందిన నకిరేకల్ అభ్యర్థి వేముల వీరేశం. తెలివిగా ఆలోచించి వెరైటీ ప్రచారాణికి తెరతీశారు. బీరు బాటిళ్లపై తన ఫొటోతోపాటు చేతి గుర్తును చూపించేలా ముద్రించిన స్టిక్కర్లను అంటించి సప్లై చేయడం ప్రారంబించారు. దీంతో ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడంకంటే ఎక్కువ పాపులారిటీ వస్తుందని పార్టీ వర్గాలు ప్రకటిస్తున్నాయి.

**– వరంగల్ వాయిస్, వరంగల్**


# మరో కార్పొరేటర్ ఔట్..

## అధికార పార్టీకి బిగ్ షాక్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అండర్ రైల్వే గేటు ప్రాంతానికి చెందిన మరో బీఆర్ ఎస్ కార్పొరేటర్ ఆ పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డారు. సొంత పార్టీలో ఎదురవుతున్న అవమానాలను భరించ లేక పార్టీకి రాజీనామా చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. పార్టీనే నమ్ముకుని, పార్టీ అభ్యర్థి విజయానికి పాటుపడుతున్నా సరైనా గుర్తింపు లభించకపోవడంతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థినుంచి చీత్కారాలు, అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తున్నందుకు మనస్థాపంతో పార్టీకి రాజీమానా చేయనున్నట్లు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి వెల్లడించారు. ఉద్యమ కారుడిగా మరుపల్ల రవికి అండర్ రైల్వే గేటు ప్రాంతంలో మంచి పేరుంది. అయితే ముఖ్య నేతలు, డివిజన్ ప్రజలతో చర్చించిన తర్వాత ఏ పార్టీలో చేరే విషయాన్ని స్పష్టం చేస్తానన్నారు.

# 'దాస్యం' నామినేషన్ రద్దు చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ నామినేషన్ రద్దు చేయాలని కోరుతూ బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది రావు అమరేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, హనుమకొండ ఆర్డీఓకు సోమవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన తప్పుడు వివరాలతో నామినేషన్లు దాఖలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పరిశీలన చేసి తప్పుడు వివరాలు ఇచ్చిన దాస్యం వినయ్ భాస్కర్ నామినేషన్ ను తిరస్కరించాలని కోరారు.



# బీజేపీలో పలువురి చేరిక

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 12 వ డివిజన్ దేశాయిపేట ప్రాంతానికి చెందిన రవి, రాజు, కర్ణాకర్, రాజు తదితరులు సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com